# ఎంత నటన భరించెనో!

డా. ఎస్. పద్మజ

"అయినా మిమ్మల్నని ఏం లాభంలే. పెళ్లయిన వాడి వెంట పడకూడదన్న ఇంగిత జ్ఞానం మా ఆడజాతికుండాలి గాని!''

తన జాతిపట్ల నిష్టూరభావాన్ని వొలికిస్తూ వినయ్‌తో సౌభాగ్య అన్న మాటలే చెవుల్లో మారుమ్రోగు తున్నాయి.

త్యాగనిరతితో అత్యంతపురూపమైన పెన్నిధిని చేజార్చుకున్న తన జీవితం ఒంటరిదై... ఇటువంటి మాటల తూటాలకు తూట్లుపడి మరింత నిరర్థకంగా పరిణామం చెందబోతోందా? జీవితం ఎక్కడ మొదలై ఎటు పయనిస్తోందన్న సందిగ్ధంలో పడింది మృదుల.

తన ఎదుట నించుని కొంగుచాపి తను అమితంగా ప్రేమించిన తన బావను తనకిమ్మని యాచించిన ఆనాటి సౌభాగ్య...సాటి ఆడదన్న విచక్షణాజ్ఞానాన్ని కూడా కోల్పోయి తనను తూలనాడుతున్న ఈనాటి సౌభాగ్య... ఇద్దరూ ఒక్కరేనా? ఆనాటి ఆమె పరిస్థితికీ, ఈనాటి ఆమె స్థానానికీ ఎంత తేడా? ఈ మార్పు కేవలం వినయ్ ఆమె మెడలో కట్టిన మంగళసూత్రంతో వచ్చింది కదూ! అజ్ఞానంతో తొందరపాటుతనంవల్ల ఆ స్థానాన్ని చేజేతులా పోగొట్టుకుంది తను.

అయిదేళ్ల క్రితం నాటి సంఘటనలు ఆమె జ్ఞాపకాల్లో చోటు చేసుకున్నాయి.

కంపెనీ పనిమీద రెండువారాలు బాంబే వెళ్తున్న వినయ్‌కి ఎయిర్‌పోర్ట్‌లో సెండాఫ్ ఇచ్చి విరహ ఘడియలు తాకిడితో హృదయం భారమై కనుల చివరాలబోయే దుఃఖాశ్రువుల్ని కన్నెప్పల మాటు దాచుకుని వెనుదిరిగింది మృదుల.

ఆ క్షణంలో ఆమెకు తెలీదు-అదే తన నేస్తానికి తానిచ్చే చివరి వీడ్కోలనీ, తన గుండెపొదల్లోనికి వేళ్లు జొనుపుకుని పెరిగిపోయిన తన ప్రేమ వృక్షానికి త్యాగమనే గొడ్డలివేటు పడుతుందనీ!

చెక్కిట చేరిన కన్నీటి బిందువుల్ని మరోసారి అరచేతితో తుడుచుకుని గేటుదాటి లోపలికి అడుగుపెట్టింది మృదుల.

ఎవరో అపరిచితురాలు... తన కోసమే ఆ క్షణంవరకూ వేచి వున్నదానిలా వినయంగా రెండు చేతులూ జోడించి నమస్కరించింది.

''ఎవరండీ మీరు?'' ప్రశ్నార్థకంగా ఆమెవంక చూస్తూ అడిగింది మృదుల.

''నేను...నేను... మీరు ప్రేమిస్తున్న వినయ్ మరదల్ని. స్వయానా అతని అత్త కూతుర్ని!''

''ఓ... అలాగా... రండి లోపలికి'' ఆమె ఆంతర్యం గ్రహించని మృదుల సాదరంగా

**కథ వెనుక కథ**

త్యాగం...! చాలా భారమైన పదం! కొన్ని సినిమాలకెళ్లేప్పుడు త్రాసును కూడా తీసుకెళ్లాల్సి వస్తుంది-ఎవరి త్యాగమెంత భారమైనదో తూచుకోవడానికి.

నిజమే... జీవితం స్వార్థరహితంగా వుండాలి. చిన్ని చిన్ని త్యాగాలు వుండాలి. అదే సంపూర్ణమైన జీవితం! కానీ త్యాగం ఓ జీవితానికి సరిపడా విషాదాన్ని మిగులుస్తుందని తెలిసీ అలాంటి త్యాగాన్ని ఎవరైనా చేస్తే... అది హర్షనీయమా! సమర్థనీయమా!! అలాంటి త్యాగం జీవితంలో సంతృప్తినిస్తుందా లేక జీవితాన్నే నటనగా మార్చేస్తుందా? ఫ్చ్... ఏమో!!

- డా. ఎస్. పద్మజ
డాటరాఫ్ నారాయణ
ఇంటి నెం.30/49, ఇ-2
పాలిటెక్నిక్ కాలేజీ రోడ్
నంద్యాల



అతని కోసం ప్రాణాల్ని పైతం త్యజించాలనని తననెంత మభ్య పెడుతోందా అమ్మాయి. [illegible] కొన్ని మాత్రలు వెంట తెచ్చుకుని తనను [illegible] నాశం చేయాలనుకుంటోందా ఆ అమ్మాయి?

ఆమె ఇలాంటి ఆలోచనల్లో వుండగానే [illegible] గా ముందుకు తూలిపడింది సౌభాగ్య.

ఆ అమ్మాయి పరిస్థితి అర్థం కాగానే [illegible] వృధా చేయలేదు మృదుల.

హాస్పిటల్లో నిస్త్రాణగా పడుకుని చా[illegible]కుల మధ్య కొట్టుమిట్టాడుతూ ''బావా..[illegible]'' అంటూ కలవరిస్తున్న ఆ అమ్మా[illegible] వంక చూస్తుంటే ఏం నిర్ణయించుకోవాలో [illegible] లేదు మృదులకు.

నిజమే... తాను వినయ్‌ను [illegible] వలచి వలపింపజేసుకుంది. కానీ సౌభాగ్య [illegible] అత్త కూతురిగా పుట్టి అతన్ని పెళ్లాడే [illegible]ను పుట్టుకతోనే వెంట తెచ్చుకుంది.

తమది రెండేళ్ల అనుబంధమే. కానీ [illegible] బంధం వాళ్లది. ఇప్పుడు హఠాత్తుగా వి[illegible] తాను పెళ్లి చేసుకుని వెళ్లిపోతే... అతనితో [illegible]ధాన్ని పోగొట్టుకున్న సౌభాగ్య బ్రతగ్గలదా? తన [illegible]మే సౌభాగ్య మరణానికి కారణమైతే వినయ్ [illegible]ల్లోంట్లో తనకెలాంటి స్థానం మిగుల్తుంది?

ఓ కొలిక్కిరాని ఆలోచనలు. ఎటూ [illegible]యం చుకోలేని సందిగ్ధత. ఉప్పెనలా ముం[illegible]చ్చిన సమస్యతో మనసంతా మొద్దుబారిపోయిం[illegible]

తన ప్రేమే సౌభాగ్య మరణానికి కారణమైతే తనూ,

ఆహ్వానించింది.

''నా పేరు సౌభాగ్య.'' మృదుల చూపించిన సోఫాలో కూర్చుంటూ చెప్పింది అమ్మాయి.

''మీరు మా బావను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నారా?'' ప్రశ్నించిందా అమ్మాయి సూటిగా.

వినయ్‌తో తన పెళ్లి... సిగ్గు దొంతరలు చెక్కిళ్లలో మందారాలు పూయించగా అవునంటూ తలూపింది మృదుల.

''అలా జరిగిన మరుక్షణం... ఇదిగో ఈ నిద్రమాత్రలు మింగి నేను మరణించాల్సి వుంటుంది. ఎందుకంటే నేను మా బావను మీకంటే గాఢంగా ప్రేమిస్తున్నాను కాబట్టి. మా బావ జీవితంలోకి మీరు ప్రవేశించకపోయివుంటే మా పెళ్లి ఏ ఆటంకమూ లేకుండా జరిగిపోయేది. కానీ మీవల్ల కేవలం మీవల్లే నా ప్రేమ తిరస్కరించబడుతోంది. నా బావే నాకు లేకపోయాక నేను జీవించడమే వ్యర్థం''

అచేతనంగా కూర్చుండిపోయింది మృదుల. ఏమంటోందా అమ్మాయి.... వినయ్‌ని తానమితంగా ప్రేమించే వినయ్‌ని... తనుగాక మరొకరు ప్రేమించడమా? తన ఇంట్లో... తనకెదురుగా కూర్చుని ఆ మాట చెప్పడానికి ఆ అమ్మాయికెంత ధైర్యం!

''నాకు తెలుసు ఒక నిజాన్ని మీరొప్పుకోలేరని. నా ప్రేమకు సాక్షిగా మరో నిముషంలో నన్ను వరించబోయే నా మరణమే''

సీసాలోని నిద్రమాత్రలన్నింటినీ నోట్లో వేసుకుంది సౌభాగ్య.

ఎంత బెదిరింపు! ప్రేమించిన వ్యక్తిని గెల్చుకోవడానికి ఇన్ని నాటకాలా? వినయ్ లేని సమయంలో వచ్చి

వినయ్ కూడా జీవితాంతం పశ్చాత్తాపపడాల్సి వుంటుంది. తమ మూలంగా ఓ నిండు ప్రాణం బలైందన్న నిజాన్ని భరించలేక.

తాను వినయ్‌ని పెళ్లాడితే ముగ్గురికీ మనశ్శాంతి లేకుండా పోతుంది. తను వారికి దూరంగా వెళ్లిపోతే తన గుండె మాత్రమే భారమవుతుంది. అయితేనేం..: వినయ్ కుటుంబమైనా సంతోషంగా మిగిలిపోతుందిగా!

ప్రేమకు పరాకాష్ఠ త్యాగమనీ, త్యాగానికి సరిహద్దు ఆకాశమేనన్న పిచ్చి నమ్మకంతో వినయ్ తన అడ్రస్ కూడా కనుక్కోలేనంత దూరంగా వెళ్లిపోయింది తను.

వినయ్‌కి దూరంగా వెళ్లిపోయినా అతని రూపాన్ని మాత్రం మనసు నుండి చెరిపేయలేక... మరో వ్యక్తిని వివాహమాడలేక వొంటరిగా మిగిలిపోయింది.

మళ్లీ అయిదేళ్ల తరువాత వినయ్ ఎదురవుతాడని ఊహించలేదానాడు.

★★★

అలికిడికి కళ్లు తెరిచి చూసింది మృదుల.

వినయ్ లోపలికొస్తూ కనిపించాడు ఆమెకు. అంటే... తనను గురించి సౌభాగ్య తిరస్కారంగా మాట్లాడిన మాటలన్నీ తను విన్నదని గ్రహించి వుంటాడా? తనిప్పుడతనితో ఏం మాట్లాడాలి? తమ సాన్నిహిత్యం గురించి సౌభాగ్య అపోహపడ్డాక ఇంకా తనతన్ని కలవడం మంచిదేనా? అలాగని అతన్ని చూడలేని పరిస్థితులే ఎదురైతే... హృదయం బడబాగ్నిలా రగిలిపోదా?

మనసుకూ, మెదడుకూ మధ్య సంఘర్షణ. ప్రేమకూ, త్యాగానికీ మధ్య మరోసారి పోరాటం.

''సారీ మృదులా! వెరీ వెరీ సారీ. సౌభాగ్య మన గురించి ఇలా అపార్థం చేసుకుంటుందనీ, ఇంత అసభ్యంగా మాట్లాడుతుందని కలలో కూడా ఊహించలేదు నేను. సౌభాగ్య తరపున నేను క్షమాపణలు చెప్పుకుంటున్నాను. నన్ను మన్నించు మృదులా!'' అతని ముఖంలో బాధావీచిక స్పష్టంగా కదలాడుతోంది.

''సౌభాగ్య అన్న మాటల్లో తప్పేముంది వినయ్?'' ఆమె ప్రశ్న విని చివ్వున తలెత్తి చూసాడు వినయ్.

''అవును మరి. నువ్వు పెళ్లయి పిల్లలున్నవాడివి. నేను పెళ్లికాని స్త్రీని. మన మధ్యనున్న అనుబంధమేమిటని ప్రశ్నించింది సౌభాగ్య. రేపోమాపో సమాజం కూడా ఇలానే ప్రశ్నిస్తుంది. అప్పుడేం సమాధానం చెబుతావ్?'' క్షణం ఆగి అడిగింది వణుకుతున్న పెదవుల్తో ''ఉంచుకున్నానని చెబుతావా?''

'ఉంచుకున్నానని...' తన నోటితో ఇలాంటి పదం పలకవలసి వస్తుందని తనేనాడూ ఊహించలేదు. అదీ తనింతగా ప్రేమించే వినయ్‌తో... ఇంత కఠినంగా.

హృదయం తొణికిసలాడుతుంటే తల ప్రక్కకు తిప్పుకుందామె.

తమ మధ్య అలాంటి పదజాలాన్ని ఊహించని అతను దిగ్భ్రాంతితో చూస్తున్నాడు.

''మృదులా! నువ్వేనా... నువ్వేనా అలా మాట్లాడుతున్నది? మన మధ్య స్వచ్ఛత గురించి నాకంటే నీకే బాగా తెలుసు. అలాంటిది... నువ్వు...నువ్విలా...''

''హు... స్వచ్ఛత! అప్పుడూ ఇప్పుడూ మన మధ్యనున్నది ప్రేమే. ఒకప్పటి మన ప్రేమ స్వచ్ఛమైందంటే ఒప్పుకుంటాన్నేను. కానీ మరో స్త్రీ మెడలో మంగళసూత్రం కట్టి ఆమె అధీనమై తిరిగి నాతో స్నేహం చేస్తూ ఆ స్నేహంలోని స్వచ్ఛత గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. ఎందుకంటే పెళ్లి చేసుకోకుండా మిగిలిపోయిన నేను నిన్నింకా ప్రేమిస్తుంటే అది ఆరాధ్యమవుతుంది. కానీ మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్న నువ్వు నన్ను ప్రేమిస్తే అది వ్యభిచారమవుతుంది. కాదంటావా?''

''కానీ మృదులా... '' నచ్చచెప్పబోయాడు.

''ప్లీజ్... నాకింకేం చెప్పకండి. ఓ ప్రశ్న అడుగుతాను. ఆత్మవంచన చేసుకోకుండా సమాధానం చెబుతారా? ఎప్పుడో టీనేజ్‌లో సౌభాగ్యను ప్రేమించిన కుర్రాడొచ్చి సౌభాగ్యతో స్వచ్ఛంగా స్నేహం చేస్తానంటే ఇప్పుడు నువ్వొప్పుకోగలవా?'' స్వచ్ఛంగా అన్న పదాన్ని ఒత్తి పలుకుతూ అడిగిందామె.

తల దించుకున్నాడతను సమాధానం చెప్పలేనట్టుగా.

''నాకు తెలుసు నీలో అంత ఔదార్యం వుండదని! నీ భార్యకు నువ్వివ్వలేని అవకాశం నువ్వు పొందాలనుకోవడంలో అర్థంలేదు. అది నీ అల్పత్వాన్ని సూచిస్తుంది. ఇదే మన చివరి కలయిక. ప్లీజ్ ఇంకెప్పుడూ నన్ను కలవాలని ప్రయత్నించకు. గుడ్ బై... గుడ్‌బై ఫరెవర్''

నిస్సహాయంగా వెనుదిరిగాడు వినయ్ ఒక అనుబంధానికి తెర దించుతూ.

అతను వేస్తున్న ఒక్కో అడుగు తమ మధ్య వేల అగాధాల్ని సృష్టిస్తుంటే కన్నీరు కూడా ఇంకిపోయినట్టు గాజుకళ్లతో చూస్తోంది మృదుల.

తనేనా... తనేనా వినయ్‌ని అన్ని మాటలంది. అతని గుండెకు చిల్లులు పడేలా మాటల తూటాలను వదిలింది!

ఒకనాడు త్యాగం పేరిట... అతని ప్రమేయం లేకుండా తనే నిర్ణయించేసుకుంది అతని పెళ్లి ఎవరితో జరగాలో! ఇప్పుడు ఆప్యాయంగా పలకరించబోతే ఆ అర్హత నీలో లేదని నిర్మొహమాటంగా తిప్పికొట్టింది.

ఇంతా చేస్తే... అతనిపట్ల తనకున్నది ద్వేషమా? కాదు ముమ్మాటికీ కాదు. వినయ్‌పై తనకున్నది ప్రేమే! ఎన్నటికీ తరగని ప్రేమే!

మరి...మరెందుకిలా...? మానసిక ప్రపంచానికీ, వాస్తవిక ప్రపంచానికీ ఎందుకింత వ్యత్యాసం? జీవితాన్ననుభవించకుండా ఎందుకంత నటన? ఒకప్పటి తన త్యాగఫలితమేనా ఇది? త్యాగం పేరుతో జీవితాన్ని శిథిలం చేసుకుందా తను?

ప్రేమ విషయంలో మూడో వ్యక్తి ప్రవేశిస్తే చేయాల్సింది త్యాగం కాదు. సమయస్ఫూర్తి ప్రదర్శించాలని తనీనాడు గ్రహించగలిగింది. బట్... ఇటీజ్ టూ లేట్. తనకు తెలియకుండానే తన జీవన మధుపాత్ర వొలికిపోయింది. మరో స్త్రీ మెడలో మంగళసూత్రం కట్టిన వినయ్ ఇప్పుడు పరాధీనుడు. అతన్ని గురించి ఆశలు పెంచుకునే హక్కు తనకు లేదిప్పుడు.

తానిక జీవితంలో 'జీవించ'గలదా? క్షణక్షణమూ జీవిస్తున్నట్టు నటిస్తూ... రోజుల్ని వెళ్లదీయడమేనా ఇక మిగిలింది తనకు!

జీవితం అర్థమయ్యి కాని పజిల్‌లాగా తోస్తోంది మృదులకు.

'ఎంత నటన భరించెనో ఇంత పల్చని జీవిక...'

ఎక్కడినుండో సినారె గజల్ వినిపిస్తోంది లీలగా. జీవితం తాలూకు ఓ చేదునిజాన్ని ఇముడ్చుకున్న ఆర్ద్రత మార్దవంగా వ్యక్తమవుతోందాయన గొంతులో.

ఆ ఆర్ద్రత అర్థమైన మృదుల గుండె కరిగి కన్నీటి మేఘాలుగా రూపుదిద్దుకుంటోంది.

ఎంత కురిసినా కరిగిపోని మేఘాల్లా... ఆమె కళ్లు వర్షిస్తూనే వున్నాయి!!

## మమకారం

'మాయాబజార్' చిత్రం ఫెయిలయిన తర్వాత మళ్లీ అక్కినేని అసలు చిత్రాల జోలికి పోకూడదని నిర్ణయించుకున్నాడో ఏమో కొంత గాప్ వచ్చింది. ఈ గాప్ మంచికే అంటున్నారు అక్కినేని ఫాన్స్. మళ్లీ ముప్పలనేని దర్శకత్వంలో 'మమకారం' జయసుధ కాంబినేషన్‌లో చేస్తున్నాడు. నాగేశ్వరరావు సరసన నటించిన హీరోయిన్‌లలో సావిత్రి, వాణిశ్రీల తర్వాత జయసుధకే మంచి ఫాలోయింగ్ వుంది అక్కినేని పెయిర్‌గా! అందుకేనేమో 'మమకారం' సినిమా మీద అక్కినేని అంత మమకారం చూపించేది!

–క్రిటిక్

నా కంప్యూటర్‌ని అడిగా — ఛీ.... వాడినేం చేసుకోనక్కర్లా అంది మోహన్!